సీఎం వ్యాఖ్యలపై నిరసన

- జిల్లా వ్యాప్తంగా సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం
- ఆందోళన చేపట్టిన బీఆర్‌ఎస్ నాయకులు


బోథ్: సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

తలమడుగు: మండలంలోని సుంకిడి గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసన చేపట్టారు. ఈసందర్భంగా సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. వెంటనే మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలన్నారు. నాయకులు వెంకటేశ్, కిరణ్, అబ్దుల్లా, కిషన్, వామన్, ప్రకాష్ పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: బీఆర్‌ఎస్ మహిళా ఎమ్మెల్యేలను కించపరిచేలా మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో శివాజీ చౌక్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు డుబ్బుల చంద్ర శేఖర్, కేసు సకేష్, దీసీ రమణ, కవీందర్, కుర్మే లక్ష్మణ్, కిషోర్ పాల్గొన్నారు.

గుడిహత్నూర్: మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద సీఎం దిష్టిబొమ్మను బీఆర్‌ఎస్ నాయకులు దహనం చేశారు. మాజీ ఏఎంసీ చైర్మన్ తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ.. మహిళా ఎమ్మెల్యేలను అవమానించడం సరికాదన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సంజీవ్ ముండే, జాదవ్ రమేశ్, తెలంగే మాధవ్, సిద్ధార్థ్, వెంకట్‌రావ్ పాల్గొన్నారు.

బోథ్: మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక బస్టాండ్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అసెంబ్లీలో మహిళా నాయకుల పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు నారాయణరెడ్డి, సురేందర్ యాదవ్, శ్రీధర్ రెడ్డి మల్లెపూల సుభాష్, ఎల్కరాజు, నరేందర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

తాంసి: తాంసి, భీంపూర్ మండల కేంద్రాల్లో బీఆర్‌ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. బీఆర్‌ఎస్ మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రమణ, రఘు, కొడాల మహేందర్, వినోద్ రెడ్డి, గోవర్ధన్, అశోక్ సుధాకర్, అఫ్రోజ్, నితిన్, లింబాజీ, సంజీవ్ రెడ్డి, అనిల్, సంతోష్ పాల్గొన్నారు.


నేరడిగొండ: సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


తాంసి: సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాల తచేస్తున్న నాయకులు

నేరడిగొండ: ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో పాటు మహిళలను కించపర్చేలా వ్యవహరించిన సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను గురువారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలను పక్కదోవ పట్టించేలా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివారెడ్డి, విశాల్ దాస్, దేవేందర్ రెడ్డి, జహీర్, పోశెట్టి, మహేందర్ రెడ్డి, నారాయణ, సురేందర్, సుజీల్, సద్దాం, పండరి, తదితరులు పాల్గొన్నారు.

‘సుప్రీం’ తీర్పుపై మాదిగల సంబురాలు

- అమరుల త్యాగాల ఫలమేనని వెల్లడి

కైలాస్‌నగర్: ఎస్సీల వర్గీకరణను అమలు చేసే అధికారం రాష్ట్రాలకే అప్పగిస్తూ.. సుప్రీంకోర్టు తీర్పు నివ్వడంపై మాదిగలు హర్షంవ్యక్తం చేశారు. సుప్రీం తీర్పును స్వాగతిస్తు జిల్లా కేంద్రంలో మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దామోదర్ రాజనర్సింహ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. నాయకులు చందాల రాజన్న, గాలిపెల్లి నాగన్న, నక్క రాందాస్, మల్యాల మనోజ్‌కుమార్ కద్తారపు ప్రవీణ్ కుమార్, అశోక్, బిక్కి గంగాధర్ పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మాదిగ 30 ఏళ్ల పోరాటం ఫలించిందని మాదిగ లాయర్ ఫెడరేషన్ జిల్లా నాయకులు నాతరి రాజు అన్నారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలో స్వీట్లు పెట్టి, సంబురాలు జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బాబురావు, మహేశ్, రవి, సాగర్, కొల్లూరి స్వామి, సుమన్, ప్రసాద్ పాల్గొన్నారు.

ఇచ్చోడ: ఎస్సీవర్గీకరణ బిల్లుకు సుప్రీంకోర్టు మద్దతు తెలపడంతో గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు సిరిసిల్ల భూమయ్య, దుబాక సుభాష్, చిట్టి రవి, సాహెబ్‌రావు, కాశిపాక విష్ణు పాల్గొన్నారు.


సీఎం, డిప్యూటీ సీఎంల ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

తలమడుగు: ఎస్సీ, ఏబీసీడీ వర్గీకరణ మందకృష్ణ మాదిగతోనే సాధ్యమని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గొంటిముక్కుల ప్రేమేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట సంబురాలు జరుపుకున్నారు. మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, టపాసులు కాల్చారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్, సతీష్, అఖిలేష్, గంగన్న, అనిల్, వినోద్, అశోక్, అజయ్, శివమణి, రాజు, ఉపేందర్ పాల్గొన్నారు.

బోథ్: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ మాదిగల రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం సంబురాలు జరుపుకున్నారు. బోథ్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద టపాసులు కాల్చారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కుడాల స్వామి, అన్నెపాక అశోక్, కాలెం రవి, పాలెపు గోపి, కొంకటి గంగాధర్, నల్ల చిన్నయ్య, పొనగంటి ప్రసాద్, కలిగేటి లక్ష్మణ్, నల్ల నారాయణ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ఉట్నూర్‌రూరల్: మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఉట్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం చట్టాలపై అవగాహన కల్పించారు. సంకల్ప్ హబ్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ 100 డేస్ కార్యక్రమంలో భాగంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. నిపుణులు కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులకు చట్టాలపై ,హెల్ప్‌లైన్ నెంబర్స్, ఫోక్సోచట్టం, చదువు ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రిన్సిపాల్ ధన్‌రాజ్, లక్ష్మణ్, శ్రీనివాసరావు, గణేశ్, శ్రీలత, తిరుపతి, సుజాత, నవీన్, దశరథ్ పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న కృష్ణవేణి

క్లుప్తంగా

కృతజ్ఞత సభ విజయవంతం చేయండి

ఆదిలాబాద్‌టౌన్: పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులతో చేపడుతున్న కృతజ్ఞత సభకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీఆర్టీయూ టీజీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నూర్ సింగ్, నవీన్ యాదవ్‌లు కోరారు. గురువారం జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభు త్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల నుంచి 50వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించారని పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో మధ్యాహ్నం 2 గంటలకు కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పా టు పలువురు మంత్రులు హాజరు కానున్నట్లు తెలిపారు. పీఈటీ, పండితులకు పదోన్నతులు కల్పించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు వెంటనే పీఆర్సీ ప్రకటించాలని, పెండింగ్ డీఏలు విడుదల చేయాలన్నారు.

ఆధ్యాత్మిక బాటలో నడవాలి

నేరడిగొండ: పద్మశాలీలు ఆధ్యాత్మిక బాటలో నడవాలని అలకంటి గంగయ్య అన్నారు. గురువారం మండలంలోని కుమారి గ్రామ పద్మశాలి సంఘ సభ్యులకు మార్కండేయ వంశవృక్ష చిత్రపటం అందజేశారు. ఈసందర్భంగా ఆ యన మాట్లాడుతూ.. ఆధ్యాత్మికతను అలవర్చుకున్నప్పుడే మానసికంగా ప్రశాంతం లభి స్తుందన్నారు. కుటుంబీకులకు మార్కండేయ ఆశీస్సులు ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

తాంసి: మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంక్ ఎదుట సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి గురువారం కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీ నిధులు విడుతల వారీగా రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కన్వీనర్ సంతోశ్, రామన్న యాదవ్, నారాయణ, గంగారెడ్డి, శ్రీధర్ రెడ్డి, నరేశ్, ధనుంజయ్ పాల్గొన్నారు.

‘అనుచిత వ్యాఖ్యలు సరికాదు’

ఉట్నూర్‌రూరల్: ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని డీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ లింగంపల్లి చంద్రయ్య, మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూం అన్నారు. గురువారం ప్రెస్‌భవన్‌లో మాట్లాడారు. ఎమ్మెల్యేకు ఆర్థిక మంత్రి ఎవరో తెలియదా? అని సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఎమ్మెల్యేను రాజకీయంగా ఎదుర్కొలేక విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. నాయకులు ఎస్సీరెడ్డి, రాధాబాయి, సులోచన, కళావతి, కౌసల్య, రాహుల్, నిసార్, సలీం, హైమద్, భూపతి, జుబేర్ పాల్గొన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

కైలాస్‌నగర్: మనీయులను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యామలా దేవి అన్నారు. అన్నబావు సాఠే జయంతి వేడుకలను గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె అంబేద్కర్, అన్నాబావుసాఠే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను స్మరించుకుని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా దళితాభివృద్ధి శాఖ అధికారి సునీత కుమారీ, బీఆర్‌ఎస్ మైనార్టీ నాయకుడు యూనీస్ అక్బానీ, ఆరెల్లి మల్లేష్, వాసుదేవ్, బాలు వాగ్మారే, సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థుల వివరాలు నమోదు చేయాలి

ఇచ్చోడ: అంగన్‌వాడీలకు వచ్చే విద్యార్థుల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. గురువారం ఎంపీడీవో సమావేశ మందిరంలో మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన యాప్‌లో నమోదు చేయాలన్నారు. అంగన్‌వాడీలు నమోదు చేసే వివరాలను పంచాయతీ కార్యదర్శులు ప్రతీరోజు అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి పరిశీలించాలని కోరారు. సమావేశంలో ఎంపీవో రమేశ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన సోమయ్య

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్‌అర్బన్ రెగ్యులర్ మండల విద్యాధికారిగా డి.సోమయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా విద్య శాఖ అధికారి ప్రణీతను మర్యాద పూర్వకంగా కలిశారు. డీఈవో ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇదివరకు కొటాల, బెజ్జూర్, సిర్పూర్ ఎంఈవోగా విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లాకు వచ్చారు.

ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య

ఇచ్చోడ: ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సాధారణ బదిలీలో భాగంగా ఇచ్చోడ డిగ్రీ కళాశాలకు 11 మంది అధ్యాపకులు గురువారం విధుల్లో చేరినట్లు తెలిపారు. అన్ని విభాగాల్లో నిష్ణాతులైన అసిస్టెంట్ ప్రొఫెసర్లు విధులో చేరడం ఇచ్చోడ కళాశాలకు శుభపరిణమం అన్నారు. విద్యార్థులు ఇచ్చోడ డిగ్రీ కళాశాలలో చేరి భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని కోరారు. ఈనెల 2న దోస్తు ద్వారా అడ్మిషన్లు పూర్తి కానున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు అనిత, ప్రభాత్‌రావు, సునీతరాణి, సరస్వతి, విజయ్‌కుమార్, దయకర్, మురళి, నర్సయ్య, తిరుపతి, మధు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్

ఆదివాసీ దినోత్సవం విజయవంతం చేయండి

ఇచ్చోడ: ఈనెల 9న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడప నగేశ్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని మేడిగూడ రాయిసెంటర్‌లో ఆదివాసీ దినోత్సవం పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆదివాసీలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు కుంర కోటేశ్, ఆత్రం మహేందర్, సార్మేడి మెస్రం శంభు, సిడాం మురళి కృష్ణ, కొట్నాక్ జంగు, మాడావి భీంరావు, చిక్రం జ్యోతిరాం, తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నార్నూర్: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యాధికారి రాంబాబు అన్నారు. గురువారం మాన్కాపూర్‌లోని బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. మొత్తం 60 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నందున శానిటేషన్, క్లోరినేషన్‌పై దృష్టి పెట్టాలన్నారు. వర్షపు నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవ్ షా, వార్డెన్ ప్రతాప్, హెల్త్ సూపర్‌వైజర్ చౌహాన్ చరం దాస్, ఈశ్వర్ పాల్గొన్నారు.

బోథ్: వర్షాకాలంలో ప్రతిఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. గురువారం మండల కేంద్రంలోని 8, 9 వార్డులలో పర్యటించారు. నిల్వ ఉన్న నీటిని పారబోశారు. నీరు నిల్వ ఉంచుకోవడం వల్ల దోమల వ్యాప్తి చెందుతాయన్నారు. వైద్య సిబ్బంది అనూష, సుమంగళి, ప్రమీల పాల్గొన్నారు.


నార్నూర్: వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

నేరడిగొండ: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉండవచ్చని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సద్దాం అన్నారు. గురువారం మండలంలోని పీచర గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కనక లక్కేరావ్‌కు నివాళి

ఇంద్రవెల్లి: ఆదివాసీ ఉద్యమ నాయకుడు, ఐటీడీఏ మాజీ చైర్మన్ కనక లక్కేరావ్ వర్ధంతి గురువారం తుమ్మగూడలో నిర్వహించారు. తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పుర్కబాపురావ్‌తో పాటు బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు లక్కేరావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రాయిసెంటర్ జిల్లా సార్‌మెడి మెస్రం దుర్గు, ఆర్క ఖమ్ము, కనక హనుమంత్‌రావ్, కోవ రాజేశ్వర్, సోయం రాందాస్, తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న నాయకులు

‘తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోం’

కైలాస్‌నగర్: ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిన తనపై రాజకీయ ప్రత్యర్థులు దుష్ప్రచారం చేస్తూ.. తన కంపెనీల దెబ్బతీసే కుట్ర చేస్తున్నారని కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి ప్రకటనలో తెలిపారు. చట్టప్రకారం జరిగే వ్యాపారంపై నిందలు వేస్తే ఊ రుకోమన్నారు. రాజకీయంగా తన ఎదుగుదలను ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వారికి లీగల్ నోటీసులు ఇస్తామన్నారు. అలాగే సైబర్ విభాగానికి ఫిర్యాదు చేస్తామన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

నేరడిగొండ: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్ల లు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని ఎంపీడీవో రాజ్‌వీర్ అన్నారు. గురువారం మండలంలోని గుత్పాల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పిల్లల ఎత్తు, బరువును పరిశీలించారు. పిల్లల ఎదుగుదల కోసం తప్పనిసరిగా పోషకాహారం అందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సమయపాలన పాటించాలన్నారు. ఆయన వెంట ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల, గ్రామస్తులు పాల్గొన్నారు.


పిల్లల బరువును పరిశీలిస్తున్న ఎంపీడీవో రాజ్‌వీర్

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

ఆదిలాబాద్‌టౌన్: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని సీడీపీవో వనజ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం ఆదిలాబాద్ పట్టణంలోని సుందరయ్యనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన అరగంట లోపే ముర్రుపాలు తాగించాలన్నారు. తల్లిపాలతో బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఫర్హా, అంగన్‌వాడీ టీచర్ రాధ, వార్డు కౌన్సిలర్ సంగీత తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆదిలాబాద్ పట్టణంలోని 27వ వార్డులో గల అంగన్‌వాడీ కేంద్రంలో గ్రోత్ మానిటరింగ్ వీక్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ పాల్గొన్నారు.

తల్లిపాలతోనే చిన్నారులకు ఆరోగ్యం

నార్నూర్: తల్లిపాలతోనే చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని సీడీపీవో శారద అన్నారు. గురువారం మండలంలోని నాగల్‌కొండ, బలాన్‌పూర్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యత గురించి గర్భిణులు, బాలింతలకు వివరించారు. చిన్నారుల తల్లులు తప్పనిసరిగా ముర్రుపాలు పట్టాలన్నారు. బాలింతలు, గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, తదితరులు పాల్గొన్నారు.

అన్నాబావుసాఠే ఆశయాలను కొనసాగించాలి

ఇచ్చోడ: అన్నాబావుసాఠే ఆశయాలను కొనసాగించాలని నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో అన్నాబావుసాఠే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రీతంరెడ్డి, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, సునీత, లోక శిరిష్‌రెడ్డి, సోన్ కాంబ్లేకృష్ణకుమార్, కొల్లురి చంద్రశేఖర్, దుబాక సుభాష్, సిరిసిల్ల భూమయ్య, నర్వడే రమేశ్ పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: సాహిత్య రంగంలో ఏనలేని సేవలందించిన అన్నాబావుసాఠే జయంతిని గురువారం కిన్నెరపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సచిన్ సగోరే, సూర్యకాంత్, అంకుష్, దత్తు, అనిల్ పాల్గొన్నారు.

గుడిహత్నూర్: అన్నాబావుసాఠే జయంతిని మండల కేంద్రంలో ఘన నిర్వహించారు. బడుగు బలహీన వర్గాలకు ఆయన తన సాహిత్యం ద్వారా అందించిన సేవలను గుర్తు చేశారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆశించారు. పతంగే బ్రహ్మానంద్, ఎస్సై ఇమ్రాన్, దేవదాస్, గన్నోజి శ్రీనివాస్, బండారి రవీందర్, సత్యనారాయణ, విజయ్, ప్రశాంత్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా శంకర్

ఇచ్చోడ: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా శంకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ప్రిన్సిపాల్ గణేష్‌కుమార్ ఆదిలాబాద్ బాలికల కళాశాలకు బదిలీ కావడంతో బోథ్ కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. కళాశాల సిబ్బంది సత్యనారాయణ, సోమన్న, గోవర్ధన్, బాలాజీ, శ్రీనివాస్, గోవర్ధన్‌లు ఘనంగా సత్కరించారు.

వివేకానంద యూత్ అధ్యక్షుడిగా అఖిలాష్

బోథ్: సోనాల గ్రామంలోని వివేకానంద యూత్ అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన ఇర్ల అఖిలాష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం యూత్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా దండారి రాజు, కోశాధికారిగా వినీత్, నిఖిల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సన్మానం

బోథ్: బోథ్ జూనియర్ సివిల్ కోర్టులో ఏజీపీగా నియమితులైన పంద్రం శంకర్‌ను మండల కేంద్రానికి చెందిన మైనార్టీ యువకులు గురువారం శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మహమ్మద్ ముజాకీర్, ఇమ్రాన్ సలీం రఫీ, రాహేల్, గౌస్, అబ్రార్ న్యాయవాదులు రూపేందర్ సింగ్ ఆడపు హరీష్, జమీర్ పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న శ్యాం సుందర్ రెడ్డి బజార్‌హత్నూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గిర్దావర్‌గా బదిలీ అయ్యారు. కాగా గురువారం ఆయన బోథ్ తహసీల్దార్ సుభాష్ చందర్, సిబ్బంది శాలువాతో సత్కరించారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

బోథ్: ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని సామాజిక సేవకుడు జక్కుల వెంకటేశ్ అన్నారు. గురువారం స్థానిక మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. విద్యార్థులు అమ్మ పేరిట మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉమేష్ రావు, షేక్ అలీ, శ్రీరామోజీ రాజు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు

దివ్యాంగులకు బస్‌పాసుల అందజేత

బోథ్: ఇటీవల దివ్యాంగులు రాయితీ బస్‌పాస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి గురువారం బోథ్ కంట్రోలర్ మల్లెపూల సుదర్శన్ బస్‌తపాస్‌లు అందజేశారు. ఇంకా ఎవరైనా దివ్యాంగులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పర్వేజ్, సామాజిక కార్యకర్త మాసం అనిల్ కుమార్, షేక్ మహబూబ్, పూల బాబు, రాజేశ్వర్, నారాయణ అస్మత్, శంకర్, బుచ్చన్న, వెంకటేష్ పాల్గొన్నారు.

పరామర్శ

ఉట్నూర్‌రూరల్: మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన గర్షకుర్తి చంద్రయ్య ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించగా బాధిత కుటుంబసభ్యులను లంబాడా జేఏసీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ బానోత్ జగన్, గోపాలరావు, నేతావత్ రాందాస్, దేవిదాస్, రవి, బాపురావులు పరామర్శించారు. ఎవరూ అధైర్యపడొద్దన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఇంద్రవెల్లి: పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రతీ రెండు గ్రామాలకు ఒక పోలీసు అధికారిని నియమించడం జరుగుతుందని ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్‌గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీసు కానిస్టేబుళ్లతో సమావేశమయ్యారు. గ్రామ పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో సందర్శించి ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఉట్నూర్ సీఐ మొగిలి, ఎస్సై దుబ్బాక సునీల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


కానిస్టేబుళ్లతో సమావేశమైన డీఎస్పీ నాగేందర్‌గౌడ్